# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.28.06.2018.**

## కాపర్ వైరు కేబుల్ దొంగతనానికి పాల్పడిన ఇద్దరు నిందితులు అరెస్ట్

***వారి వద్దనుండి దొంగతనానికి పాల్పడిన రూ.10 వేలు విలువ చేసే కాపర్ వైరు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.28.06.2018న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, వన్‌టౌన్ పాత శివాలయం సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధి డోర్నకల్ రోడ్డులోని శ్రీవనదుర్గా రెసిడెన్సీ అపార్ట్ మెంట్‌పై సెల్‌ఫోన్ టవర్‌కు బిగించి ఉన్న కాపర్ వైర్ కేబుల్‌ను కత్తిరించి దొంగిలించినట్లు వెల్లడి కావడంతో నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.10 వేలు విలువ చేసే కాపర్ వైరును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>అరెస్ట్ చేసిన నిందితులు</u>**

1) నల్గొండ జిల్లా, అమ్మిరెడ్డి గూడెంకు చెందిన పడిగి రెడ్డి అరవింద రెడ్డి(22)
2) బీహార్ రాష్ట్రం, సాపూర్ గ్రామనికి చెందిన మహేష్ కుమార్ రామ్(19)

విచారణలో.. పై నిందితులు ఇద్దరూ సెల్‌ఫోన్ టవర్ చెకింగ్ పనిచేస్తారు వీరు విజయవాడ గత నెల క్రితం వచ్చి పెనమలూరులో ఉంటూ ప్రస్తుతం సూర్యారావుపేట పరిధిలో సెల్‌ఫోన్ టవర్స్ చెక్‌చేస్తూ ది.22.06.2018వ తేది మధ్యహ్నం 2.30 గంటల సమయంలో పై ఇద్దరు నిందితులు డోర్నకల్ రోడ్డులోని శ్రీవనదుర్గా రెసిడెన్సీ అపార్ట్ మెంట్‌పై సెల్‌ఫోన్ టవర్‌ను చెక్ చేయడానికి వచ్చి టవర్‌కు బిగించి ఉన్న కాపర్ వైర్ కేబుల్‌ను ఎవరూ లేని సమయం చూచి ఎవరికీ అనుమానం రాకుండా కత్తిరించి దొంగిలించుకుని పోతుండగా మరో టెక్నీషియన్ అది గమనించి అడుగగా వారు కాపర్ వైరుతో అక్కడ నుండి పారిపోవడం జరిగింది.

ఈ క్రమంలో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసులు అనుమానితులు అయిన పై నిందితులను సిసిఎస్ పోలీసు వారికి అందిన సమాచారం మేరకు ది.28.06.18న విజయవాడ, వన్‌టౌన్ పాత శివాలయం సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న పై ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.10 వేలు విలువ చేసే కాపర్ వైరును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--